


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 311 ఎడిటర్: కె.యువరాజ్ శుక్రవారం 21-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## రేవంత్ అమెరికా పర్యటనకు ఇంకా లభించని కేంద్ర అనుమతి!

- లండన్ చేరుకున్న సీఎం - శుక్రవారం అనుమతులు రావొచ్చంటున్న అధికార వర్గాలు



**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు సాంకేతికంగా అడ్డంకులు ఏర్పడ్డాయి. అమెరికాలో ఆయన పర్యటన కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి గురువారం అర్ధరాత్రి వరకు కూడా అనుమతులు రాకపోవడమే కారణం. అయితే శుక్రవారం కేంద్ర అనుమతి వచ్చే అవకాశం ఉందని, రేవంత్ అమెరికా పర్యటన యథాతథంగా కొనసాగుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. సహజంగా దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా ప్రభుత్వ, ప్రైవేటు కార్యక్రమాల్లో పాల్గొనడం కోసం విదేశాలకు వెళ్లాలంటే కేంద్ర ప్రభుత్వం (ప్రధాని, విదేశీ వ్యవహారాలు, ఆర్థిక శాఖల) నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఏవైనా అవాంఛనీయ, ప్రత్యేక పరిస్థితులు నెలకొంటే తప్ప.. సీఎం కార్యాలయం కోరగానే కేంద్రం నుంచి అనుమతులు మంజూరు అవుతాయి. ఈ క్రమంలో ఈనెల 20 నుంచి 29వ తేదీ వరకు బ్రిటన్, అమెరికా దేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కోసం కేంద్రం అనుమతి కోరుతూ తెలంగాణ సీఎంవో లేఖ రాసింది.




**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** పవిత్రమైన ఈ శ్రావణ మాసంలో సౌభాగ్య స్వరూపిణి అయిన మహాలక్ష్మి ఆరాధన, ధ్యానం, ఉపాసన సత్ఫలితాలను ఇస్తాయని పురాణాలు చెబుతున్నాయి. విశిష్టమైన ఎనిమిది లక్ష్మీ రూపాలను అష్టలక్ష్ములుగా... ఆగమ, శిల్ప శాస్త్రాలు వర్ణించాయి. ఆ రూపాలను దర్శించినా, ధ్యానించినా, స్మరించినా ఫలితం అపారమనీ, అసంఖ్యాకమైన శుభాలు కలుగుతాయనే విశ్వాసం ఉంది. ఆ లక్ష్మీ రూపాల గురించి, వాటిని పూజించడం వల్ల కలిగే ఫలితాలుగా పూర్వులు పేర్కొన్న అంశాలను తెలుసుకుందాం.

నాలుగు చేతులలో... రెండు చేతులతో అభయ ముద్రలను రెండు చేతులతో పద్మాలను ధరించిన తిరుచానూరు పద్మావతీ అమ్మవారిని 'స్వతంత్ర వీరలక్ష్మి'గా అభివర్ణిస్తారు. మిగిలిన లక్ష్మీ స్వరూపాలన్నీ సాధారణంగా కరండ మకుటమనే కిరీటాన్ని ధరిస్తాయి. కానీ శ్రీవేంకటేశుని పట్టపురాణి అయిన పద్మావతీదేవి... శ్రీ వేంకటేశ్వరునిలాగానే కిరీట మకుటం ధరించి ఉంటుంది.

## దక్షిణాది ప్రగతికి కలిసి కదులుదాం

- రాష్ట్రాల మధ్య సహకారంతోనే వికసిత్ భారత్ సాకారం: చంద్రబాబు - 2047కి 10 ట్రిలియన్ డాలర్ల శక్తిగా సౌతిండియా - గోదావరి-కావేరి సంధానంతో 500 టీఎంసీల వరద



**అమరావతి, ఆగస్టు 20 (వన్‌నేషన్):** రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను పరస్పర సహకారం, సమన్వయంతో పరిష్కరించుకోవాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపిచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు సాగితే దేశాభివృద్ధికి మరింత బలమైన చోదక శక్తిగా నిలుస్తాయన్నారు. 2047 నాటికి దక్షిణ భారతదేశానికి 10 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సామర్థ్యం ఉందని తెలిపారు. తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో 24 అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. దక్షిణ రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం సాధించడమే తమ లక్ష్యమన్నారు. కేంద్ర రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ఏపీ తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్

4లో

## 22ఏపై ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం

- ప్రజలకు భరోసా కల్పించేలా 'రెవెన్యూ' చర్యలు.. నేటి నుంచి జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు - ఏడాదిన్నరలో రాష్ట్రం మొత్తం భూ సర్వే పూర్తి: పొంగులేటి



**సత్తుపల్లి, ఆగస్టు 20 (వన్‌నేషన్):** 22ఏ భూముల విషయంలో ప్రజలకు భరోసా కల్పించేలా రెవెన్యూ శాఖ చర్యలు ఉంటాయని, అర్హత ఉన్న ప్రతి ఫిర్యాదును పరిష్కరించి, దరఖాస్తుదారుకు న్యాయం జరిగేలా చూస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నిషేధిత భూముల విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. 22ఏపై ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై టెలికాన్ఫరెన్స్ ద్వారా గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. అలాగే, ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం నారాయణపురంలో భూ రీ సర్వేపై అవగాహన సదస్సులోనూ ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోర్ అర్బన్ పరిధిలో ఉన్న నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వివరించారు. కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును పరిష్కరించే దిశగా పని చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారు పూర్తి వివరాలను ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్లకు పంపాలని సూచించారు. అలాగే, సమస్య పరిష్కారమయ్యే వరకు పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని, ఒకసారి ఫిర్యాదు చేశాక.. మళ్లీ మళ్లీ ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చూడాలని ఆదేశించారు. రెవెన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేలా శుక్రవారం నుంచి జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు, ఇందిరమ్మ ఇళ్ల పథకంపైనా సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ప్రాంతాలవారీగా 'స్థానిక' వ్యూహాలు

- 21 సీట్లలో పోటీ సార్వత్రిక ఎన్నికలకే పరిమితం - పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలకు డిప్యూటీ సీఎం పవన్ దిశానిర్దేశం



**అమరావతి, ఆగస్టు 20 (వన్‌నేషన్):** 'గత ప్రభుత్వ దాష్టీక పాలనను ముగించేందుకే జనసేన 21 స్థానాలకు పరిమితమై పోటీచేసింది. ఆ వ్యూహం ఆ సార్వత్రిక ఎన్నికలకే పరిమితం. స్థానిక ఎన్నికల కు ప్రాంతాలవారీగా... ఆ ప్రాంత రాజకీయ, సామాజిక పరిస్థితుల ఆధారంగా వ్యూహాలు ఉంటాయి. స్థానిక ఎన్నికల్లో జనసేన ప్రభావశీలంగా, మెరుగైన స్థాయిలో నిలబడుతుంది' అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గురువారం అసెంబ్లీలోని జనసేన ఎల్పీ కార్యాలయంలో మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలతో కీలక సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికలపై రెండున్నర గంటల పాటు సుదీర్ఘంగా చర్చించారు. ప్రతి ఎమ్మెల్యే నుంచి వారివారి నియోజకవర్గాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలి, ఎంతమంది అభ్యర్థులు సంసిద్ధంగా ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాలకే పరిమితం కాకుండా సమీప ప్రాంతాల్లో జనసేన బలాబలాలను బేరీజు వేసి, పోటీ చేసేందుకు తగిన స్థానాలను గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధులు కావాలని, పొత్తు ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల బరిలోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జనసేన ఎంత బలంగా నిలబడితే అంత మెరుగైన ఫలితం ఉంటుందన్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాల రూపకల్పనకు ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేద్దామన్నారు. ఎమ్మెల్యేలతో పాటు సీనియర్ నాయకులు 9నుంచి 11మంది వరకూ కమిటీలో ఉంటారని తెలిపారు. 'మన పార్టీ ఎమ్మెల్యేలు లేని కొన్ని ప్రాంతాల్లో కూటమి ధర్మానికి భిన్నంగా వెళుతుండడంపై శ్రేణుల్లో అసహనం ఉంది' అని పలువురు ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని


అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# రాజీవ్ జయంతి.. కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

**- దేశ ప్రగతికి రాజీవ్ చూపిన బాట - రాజీవ్ ఆశయాలతో ముందుకు సాగుదాం -**

**కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా 82వ జయంతి వేడుకలు...**





కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 20 (వన్‌నేషన్): దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. కె.పి.హెచ్.బి., మూసాపేట్, బాలానగర్, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఏ, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,నాగిరెడ్డి, సంధ్య, కేపీహెచ్‌బీ డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిలారు శ్రీనివాస్‌బాబు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు పెద్దపీట వేస్తూ దేశ భవిష్యత్తుకు బాటలు వేసిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై సామాజిక వివక్ష వైదొలగాలి

**-సామాజిక శంఖారావం జీపు యాత్ర ప్రారంభం**



ఎమ్మిగనూరు, ఆగస్టు 20 (వన్‌నేషన్): దళితులపై సామాజిక వివక్ష వైదొలగాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పివిస్ రాధాకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం దళితవాడలో వీధులలో మౌలిక సమస్యలు పరిష్కారం కొరకు ఈనెల 24వ తేదీ కలెక్టరేట్ కార్యాలయం ముందు జరుగు మహాధర్నను జయప్రదం చేయడానికి నిర్వహించు జీపు యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిమ్మన్న అధ్యక్షతన ఎమ్మిగనూరు టౌన్ 10 వార్డ్‌ఉన్నఎస్సీ కాలనీనందు జీపు యాత్ర ను ప్రారంభించారు. అనంతరం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పివిస్ రాధాకృష్ణ, సి గోవిందు, మాట్లాడుతూ నెల రోజుల నుంచి 20 గ్రామాల్లో దళిత పేటలో సర్వే నిర్వహించి అక్కడున్నటువంటి సమస్యలను అన్నింటి పైన ఎక్కడ సమస్యలు అక్కడే పరిష్కరించాలని గ్రామ సచివాలయాల్లో స్థానిక కెవిపిఎస్ నాయకుల ద్వారా అక్కడ ప్రజలతో కలుపుకొని వినతి పత్రాలు అందజేశారు. దళితవాడల్లోకనీస సౌకర్యాలు రోడ్లు డ్రైనేజీలు సమస్యలతో పాటు త్రాగడానికి మంచినీళ్ల సౌకర్యం లేకపోవడం చాలా దుర్మార్గమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకనే ఈనెల 24వ తేదీసోమవారంఎమ్మిగనూరు మండలంలోని దళితుల దళిత వాడల సమస్యల కొరకు పెద్ద ఎత్తున వేల మందితో కలెక్టర్ కార్యాలయంని ముట్టడిస్తామని ఈ యొక్క ముట్టడికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ వ్యవసాయ కార్మికసంఘంనాయకులు సుమాల అంతోని, బి రాముడు, సుమాల రాజు, గుడేకల్ ఆనందు, సురేష్,గుంటెప్ప,కలగొట్ల రంగన్న, కృష్ణ, మద్రి హుస్సేన్ అప్ప, దావీదు, ఏసు, రంగన్న, మార్కు, మోహన్, డేవిడ్, సుభాన్, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

# జయంతి వేడుకల్లో పాల్గొన్నా టీపీసీసీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్



ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 20 (వన్ నేషన్): మాజీ ప్రధాని,భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఢిల్లీలోని పాత పార్లమెంట్ సెంట్రల్ హాల్లో జరిగిన జయంతి వేడుకల్లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ( ఆర్గనైజేషన్ ) కేసీ వేణుగోపాల్, ఎంపీ రాజీవ్ శుక్ల, చింతా మోహన్ తదితర నేతలతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి వారు ఘనంగా నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను నేతలు గుర్తు చేసుకున్నారు. ప్రధానిగా దేశ అభ్యున్నతికి అనేక సంస్కరణలతో పాటు దేశంలో సమాచార, సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహనీయులు రాజీవ్ గాంధీ అని ఈ సందర్భంగా మధుయాష్కీ పేర్కొన్నారు.

# హిమాయత్‌నగర్‌లో 'కమీలియో' కస్టమైజ్డ్ ఫ్యాషన్ ఫుట్‌వేర్ బ్రాండ్ ప్రారంభం

హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్): పాదరక్షలు మన దైనందిన జీవితానికి అనుగుణంగా ఉండాలి కానీ, వాటి కోసం మన జీవనశైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉండకూడదనే సరళమైన ఆలోచనతో 'కమీలియో' రూపుదిద్దుకుంది. సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉండే పాదరక్షలను కమీలియో రూపొందిస్తోంది. రోజువారీ పనుల నుంచి ప్రయాణాల వరకు ప్రతి సందర్భంలోనూ సులభంగా ఉపయోగించుకునేలా, స్టైల్‌తో పాటు వ్యక్తిగత అభిరుచికి ప్రాధాన్యతనిస్తూ వీటిని తయారు చేస్తున్నారు.

ఈ బ్రాండ్ ప్రత్యేకతలో ప్రధానమైనది ఎంపిక చేసుకునే స్వేచ్ఛ. 1,000కి పైగా కలర్ కాంబినేషన్లతో వినియోగదారులు తమ అభిరుచి, వ్యక్తిత్వం, మూడ్‌కు అనుగుణంగా పాదరక్షలను కస్టమైజ్ చేసుకునే అవకాశం ఉంది. మినిమల్‌గా, ప్లేఫుల్‌గా, బోల్డ్‌గా లేదా తమకు నచ్చిన ప్రత్యేక శైలిలో ఫుట్‌వేర్‌ను ఎంపిక చేసుకోవచ్చు.

## కమీలియో వెనుక ఉన్న బృందం

కమీలియోను డిజైన్ ఆలోచన, వ్యాపార వ్యూహం, ఫుట్‌వేర్ పరిశ్రమపై లోతైన అవగాహన కలిగిన నిపుణుల బృందం రూపొందించింది. ఈ కోర్ టీమ్‌లో ISB, IIT, NIFT వంటి ప్రముఖ విద్యాసంస్థల నుంచి వచ్చిన నిపుణులు ఉన్నారు. 8--9 సంవత్సరాల పరిశ్రమ అనుభవంతో డిజైన్, ఆపరేషన్స్, రిటైల్, బ్రాండ్ బిల్డింగ్ వంటి విభాగాల్లో సమన్వయంతో పనిచేస్తున్నారు.







సృజనాత్మకతతో పాటు వ్యూహాత్మక ఆలోచన కలిగిన ఈ బృందం, కేవలం అందంగా కనిపించే ఫుట్‌వేర్ కాకుండా, ఆచరణాత్మకంగా, సౌకర్యవంతంగా, విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురాగలిగేలా ఉత్పత్తులను రూపొందిస్తోంది. వీటిలో అనేక మోడళ్లు నీటి నిరోధకత కలిగి ఉండటంతో పాటు, సులభంగా శుభ్రం చేసుకునేలా, త్వరగా ఆరిపోయేలా తయారు చేశారు. చర్మానికి అనుకూలంగా ఉండే మెటీరియల్‌తో, సులభంగా నడవడానికి మరియు రోజువారీ కదలికలకు అనువుగా ఫుట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. అదనపు కుషనింగ్, సపోర్ట్ కోరుకునే వారికి మరింత మందమైన, సౌకర్యవంతమైన సోల్‌తో కూడిన మోడళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

## కమీలియోను ఎందుకు ఎంచుకోవాలి?

కమీలియో ట్రెండ్‌లకు అనుగుణంగా మారడం గురించి కాదు --- మీ జీవనశైలికి అనుగుణంగా ఉండటం గురించి. సౌకర్యంలో రాజీ లేకుండా, అదనపు శ్రమ లేకుండా స్టైల్‌ను అందించడం, మీకు నచ్చిన విధంగా కస్టమైజ్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం కమీలియో ప్రత్యేకత. వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకుని, ప్రతి అంశాన్ని ఆలోచనాత్మకంగా డిజైన్ చేసే బ్రాండ్‌గా కమీలియో ముందుకు సాగుతోంది. ఎంపిక, సౌకర్యం, వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా ఉండే ఫుట్‌వేర్‌ను కోరుకునే ప్రతి ఒక్కరి కోసం కమీలియో రూపొందించబడిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

# ఘనంగా శతాధిక వృద్ధురాలు కీరాంబి అవివేలు 106వ జన్మదిన వేడుకలు

**- బ్రిటన్ - కీరాంబి అవివేలు 106వ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న కుమారులు, కుమార్తెలు, కోడళ్ళు తదితరులు - పాదపూజ చేసి మనంగా వేడుకలు నిర్వహించిన కుటుంబసభ్యులు - రామాయణం, ప్రవచనాలు, పాటలు పాడి అందరినీ ఆశ్చర్యపరిచిన శతాధిక వృద్ధురాలు**



రాంనగర్, ఆగస్టు 20 (వన్‌నేషన్): నగరంలోని విద్యానగర్‌లోని మజీద్ లైన్‌లో నివాసం ఉంటున్న కీరాంబి అవివేలు 106వ జన్మదిన వేడుకలను ఆమె కుటుంబసభ్యులు గురువారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వివరాలు ఇలా ఉన్నాయి..... సెంట్రల్ ఎక్సైజ్ విభాగం అసిస్టెంట్ కలెక్టర్‌గా పనిచేసిన కీర్తిశేషులు కీరాంబి కృష్ణమాచార్యులు భార్య అయిన కీరాంబి అవివేలుకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం ఉన్నారు. కొంత కాలం క్రితం ఆమె భర్త మృతిచెందారు. అప్పటి నుంచి కీరాంబి అవివేలు తమ కుమార్తె అయిన రంగ నాయకి, కుమారులు పార్థసారధి, రామానుజాచార్యులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కోడళ్ళు, రమాదేవి, కమల, రంగారాణి, సుజాత, ఆమెను కంటికి రెప్పలా కాపాడుతూ సేవలు అందిస్తున్నారు. ఇప్పటికీ 106ఏళ్ళ వయస్సు ఉన్నప్పటికీ ఆమె చేతి కర్ర సహాయంతో నడుస్తూ ఉంటుంది. చిన్నతనంలో నేర్చుకున్న రామాయణం, సంస్కృతం, తెలుగు పాటలను ఆమె ఇప్పటికీ పాడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నారు. ఎలాంటి బీపీ, షుగర్ వంటి ఆరోగ్య సమస్యలు లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకు మూడు పూటలా ఆహారం తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుంది. 1921 ఆగస్టు 20వ తేదిన కీరాంబి అవివేలు జన్మించారు. గురువారం 106వ జన్మదిన సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు పాదపూజ చేసి వేద పండితుల చేత ఆశీర్వచనాలు అందించారు.. ఆమె కూడా తమ కుటుంబసభ్యులను పాటపాడి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుమార్తె రంగనాయకి కుమారుడు వెంకటేశ్వరావులు విలేకరులతో మాట్లాడుతూ 106 ఏళ్ళ వయస్సు వచ్చినప్పటికీ ఆమె పనులు ఆమె చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటికీ ఆమె తన జ్ఞాపక శక్తి ని కోల్పోకుండా తాను నేర్చుకున్న పాటలు పాడు తారు. రామాయణం భాగవతాన్ని చెబుతూ ఉంటుంది. తమ ఆమె సంతానంలో మొత్తం కుటుంబసభ్యులు 46మంది ఉన్నామని వారు చెప్పారు. కీరాంబి అవివేలు జన్మదినం సందర్భంగా ఆమె కుటుంబసభ్యులు ఆమె పేరుమీద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాటలు, రామాయణం చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. ముఖ్యాంశాలు: – పేరు: కీరాంబి అవివేలు, – వయసు: 106 సంవత్సరాలు, – పుట్టిన తేదీ: 20 ఆగస్టు 1921. నివాసం: విద్యానగర్, మజీద్ లైన్, రాంనగర్. ప్రత్యేకత: 106 ఏళ్ల వయసులోనూ చేతికర్రతో నడుస్తారు. బీపీ, షుగర్ లేవు. రామాయణం, సంస్కృత శ్లోకాలు, పాటలు పాడతారు. జ్ఞాపకశక్తి చురుగ్గా ఉంది.కుటుంబం: 5 గురు కుమారులు, 3 గురు కుమార్తెలు. మొత్తం 46 మంది కుటుంబ సభ్యులు. వేడుక: కుటుంబసభ్యులు పాదపూజ చేసి, అన్నదానం నిర్వహించారు.

# నానోమెడిసిన్‌లో ఒక భారతీయ ఆవిష్కరణ

**తొలిసారిగా నియంత్రణ సంస్థ చారిత్రాత్మక ఆమోదాన్ని పొందింది**



**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** తన నానో–క్యారియర్ ఎంట్రాప్డ్ విటమిన్ డి3 ఓరల్ డిస్పర్షన్‌కు నియంత్రణ సంస్థల ఆమోదం లభించడంతో పల్స్ ఫార్మాస్యూటికల్స్ ఒక కీలక మైలురాయిని చేరుకుంది. ఈ ఆమోదం, అధునాతన నానో ఫార్మాస్యూటికల్ పరిశోధ నను నియంత్రణ సంస్థ ఆమోదం పొందిన, రోగి ఉపయో గించేందుకు సిద్ధంగా ఉన్న ఉత్పత్తిగా మారుస్తుంది.

కఠిన శాస్త్రీయ మూల్యాంకనం తర్వాత, పల్స్ ఫార్మాస్యూటికల్స్ విటమిన్ డి3 డెలివరీలో తన మార్గ దర్శక నానోక్యారియర్ టెక్నాలజీకి నియంత్రణ సంస్థ ఆమోదాన్ని పొందింది, ప్రపంచంలోనే ఇటు వంటి ఆమోదం మొదటిది. సంప్రదాయ ఫార్ములేషన్‌లతో పోలిస్తే, నానో–క్యారియర్‌తో కూడిన విటమిన్ ఐ3 ఓరల్ డిస్పర్షన్ వల్ల సీరం విటమిన్ ఐ స్థాయిలు 50–60% ఎక్కువగా ఉన్నాయని క్లినికల్ అధ్యయనాలు నిరూపిం చాయి. అధిక సంఖ్యలో రోగులు ఎదుర్కొంటున్న నిజజీవిత సవాళ్లను పరిష్కరించాలనే లక్ష్యంతో, ఈ కంపెనీ 2010 నుండి నానో ఫార్మాస్యూటికల్ డ్రగ్ డెలివరీ రంగంలో పనిచేస్తోంది. సంస్థ ప్రొప్రైటరీ “అక్వి యోల్” ప్లాట్‌ఫామ్ టెక్నాలజీ అనేది లిపోఫిలిక్ సమ్మేళనా లను నీటి ఆధారిత మాధ్యమాలలో సమర్థవంతంగా అందించడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది.

## రోగులకు ఇది ఎందుకు ముఖ్యం

మెరుగైన పనితీరు, సౌలభ్యం: ఒక ఔషధం పనిచేసే విధానాన్ని, దాని బయోఅవైలబిలిటీని, దానిని శరీరం ఎంత సులభంగా తట్టుకోగలదాన్ని, రోగికి కలిగే సంపూర్ణ అనుభవాన్ని మెరుగు పరచడానికి నానోటెక్నాలజీని పల్స్ ఉపయోగిస్తుంది. ఔషధాలను ప్రభావపూరితంగా అందించడానికి పల్స్ అనేక ప్రొప్రైటరీ ప్లాట్‌ఫామ్ టెక్నాలజీలను అభివృద్ధి చేసింది. విస్తృత అనువర్తనాలు: విటమిన్ D3తో పాటు, పల్స్ ఈ ప్లాట్‌ఫామ్‌లను ఇతర ముఖ్యమైన పోష కాలకు (విటమిన్ K2–7, విటమిన్ B12, ఐరన్ వంటివి), విస్తృతంగా ఉపయోగించే మందులకు (పారాసెటమాల్, డైక్లోఫెనాక్, ఇబుప్రోఫెన్ వంటివి) కూడా వర్తింపజేస్తోంది. గరిష్ట ప్రభావం: అవసరమైన విటమిన్లు మరియు సాధారణ నొప్పి నివారణ మందులపై దృష్టి సారిం చడం ద్వారా, అధిక సంఖ్యలో రోగులపై ప్రభావం చూపాలని పల్స్ లక్ష్యంగా పెట్టుకుంది.

## గ్లోబల్ IP మరియు విస్తరణ

పల్స్ సంస్థకు బలమైన మేధో సంపత్తి పోర్ట్‌ఫోలియో ఉంది. ప్రస్తుతం ఇది భారత్, యునైటెడ్ స్టేట్స్, రష్యా, మెక్సికో, ఆస్ట్రేలియా దేశాలలో 5 మంజూరైన పేటెంట్లను కలిగి ఉంది. తన అక్వియోల్ టెక్నాలజీకి సంబంధించిన ఒక ఈయూ పేటెంట్ ఆమోదం చివరి దశలో ఉంది. ఈ సంస్థ 7 ప్రధాన దేశాలలో మరో 4 ప్రొప్రైటరీ ప్లాట్‌ఫామ్‌ల కోసం పేటెంట్లను దాఖలు చేసింది మరియు మరో 3 పేటెంట్లను దాఖలు చేసేందుకు చురుకుగా పనిచేస్తోంది. భారత్, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యం, రష్యా–సీఐఎస్, లాటిన్ అమెరికా అంతటా తన వాణి జ్య పరిధిని విస్తరిస్తూ, అదే సమయంలో యూఎస్, యూరప్ లలో వ్యూహాత్మక భాగస్వామ్యాలకు పల్స్ యోచిస్తోంది.

## నాయకత్వ దృక్పథం

పల్స్ ఫార్మాస్యూటికల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వి. రాంబాబు ఆవిష్కరణల పట్ల తమ కంపెనీ ఆచరణాత్మక దృక్పథాన్ని ఈ విధంగా వివరించారు: “మాకు, నానోటెక్నాలజీ అనేది ఎప్పుడూ సాంకేతికత కోసమే సాంకేతికత అనే విధంగా కాదు. ఔషధ పంపిణీ లో తీరని ముఖ్యమైన అవసరాలను గుర్తించి, రోగులకు అర్థవంతమైన మార్పును తీసుకు రాగల ఆచరణా త్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం”. భారతదేశంలో పుట్టిన ఒక సాంకేతికత ఈ మైలురాయిని సాధించడం ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ఆయన ఇలా అన్నారు: “ప్రపంచానికి ఫార్మసీగా మారగల తన సామర్థ్యాన్ని భారతదేశం ప్రద ర్శించింది. ప్రపంచానికి ఫార్మాస్యూటికల్ ఆవిష్కరణలకు మరింత బలమైన వనరుగా మారడమే తదుపరి అవకాశం.”

# ఎయిర్ వారియర్స్ రీయూనియన్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 20 (వన్ నేషన్):** ఎయిర్ వారియర్స్ రీయూనియన్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం 20-08-2026 న హోటల్ కత్రియ, సోమాజి గూడలో నిర్వహించిన ఎయిర్ వారియర్స్ రీయూనియన్ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ జీవనది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్ సుజాత సహకారంతో, లయన్ డాక్టర్ బి. విజయ్ రంగ ఎం.జె.ఎఫ్ రీజియన్ చైర్‌పర్సన్ -- 320 డి సహకారం మరియు ప్రోత్సాహంతో సుమారు 100 మంది వాయుసేన వారియర్స్‌కు బీపీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం జరిగింది.

“ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే లయన్స్ క్లబ్ సేవా నినాదం.” సమాజంలోని ప్రతి వర్గానికి ఆరోగ్య సేవలను అందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్ డాక్టర్ ఎం. విజయలక్ష్మి, అలాగే లయన్ నాగరాజు, లయన్ జోజి పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ జీవనది అధ్యక్షురాలు లయన్ ఇంటి లక్ష్మీ దుర్గ, కార్యదర్శి లయన్ శివ పెట్లొళ్ల మరియు క్లబ్ సభ్యులు కార్యక్రమానికి సహకరించారు.

అలాగే జీవనది ఫౌండేషన్ తరఫున హరి రఘుప్రియ పాల్గొని సేవా కార్యక్రమానికి తమ సహకారం అందించారు. సేవే మా లక్ష్యం -- ఆరోగ్యమే మా సంకల్పం -- సమాజమే మా కుటుంబం.

# హైదరాబాద్‌లో కొత్త హబ్‌ను ప్రారంభించిన గైడ్‌హౌస్

**- వెయ్యికి పైగా ఉద్యోగాల కల్పన లక్ష్యం**




**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** గ్లోబల్ ప్రొఫెషనల్ సర్వీసెస్ ‘గైడ్‌హౌస్’ హైటెక్ సిటీ లోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో కొత్త హబ్ ను ప్రారంభించింది. ఈ సందర్భంగా గైడ్‌హౌస్ పార్ట్‌నర్, గ్లోబల్ మేనేజ్డ్ సర్వీసెస్ లీడర్ అలీ బొఖారీ మాట్లాడుతూ హైదరా బాద్‌లో మా విస్తరణ భారతదేశంలోని ప్రతిభ, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, గైడ్‌హౌస్ దీర్ఘకాలిక వృద్ధిలో భారత్ పోషించే కీలక పాత్రపై మాకున్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ఈ కేంద్రం మా ఉద్యోగులు, క్లయింట్లు, మా గ్లోబల్ డెలివరీ మోడల్ భవిష్యత్తు కోసం చేసిన పెట్టుబడి అన్నారు. ప్రముఖ టెక్నాలజీ, వ్యాపార కేంద్రంగా హైదరాబాద్‌కు ఉన్న గుర్తింపు, ఇక్కడి బలమైన విద్యా వ్యవస్థ, నైపుణ్యం కలిగిన నిపుణుల లభ్యత భారతదేశంలో గైడ్‌హౌస్ నిరంతర వృద్ధికి సహజసిద్ధంగా సరిపోతాయన్నారు. రాబోయే 12 నెలల్లో హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ క్లయింట్‌లకు సేవలందించే లక్ష్యంతో మేనేజ్డ్ సర్వీసెస్, టెక్నాలజీ, అనలిటిక్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ రంగాలలో వెయ్యి మందికి పైగా కొత్త నిపుణులను నియమించుకోవాలని యోచిస్తున్నామన్నారు. ఈ నూతన కేంద్రం నిరంతర సహకారం, సురక్షితమైన కార్యకలాపాలు, విస్తృత క్లయింట్ డెలివరీ కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. అమెరికా ప్రధాన కేంద్రంగా పని చేస్తున్న అంతర్జాతీయ కన్సల్టెన్సీ గైడ్‌హౌస్ దాదాపు 19,000 మంది ఉద్యోగులతో అమెరికా, యూరప్, భారతదేశాల్లో ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, ఇంధనం, మౌలిక సదుపాయాల వంటి నియంత్రిత రంగాలకు సేవలు అందిస్తుందన్నారు. భారతదేశంలో నాలుగో కేంద్రం అన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉన్న సుమారు 200 మంది ఉద్యోగుల సంఖ్యను రాబోయే 12 నెలల్లో 2,000 వరకు విస్తరించాలని, దీని ద్వారా దాదాపు 1,000 కొత్త ఉద్యోగాలు సృష్టించాలని యోచిస్తున్నామన్నారు. ఈ విస్తరణ ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవల విభాగాల్లో ఫంక్షనల్, టెక్నికల్ రంగాలపై దృష్టి సారిస్తుందన్నారు. మెజారిటీ ఉద్యోగాలు టెక్నాలజీ ఆధారిత మేనేజ్డ్ సర్వీసెస్‌పై కేంద్రీకృతమై ఉంటాయన్నారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ విభాగాలు తమ కార్యకలాపాలను మార్చుకోవడానికి, కార్యాచరణను పటిష్టం చేసుకోవడానికి, శాశ్వత ఫలితాలను సాధించడానికి ఇక్కడి ఉద్యోగులు దోహదపడుతున్నారని తెలిపారు. అదే సమయంలో వారు ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలు, అద్భుతమైన కెరీర్ వృద్ధి ద్వారా ప్రయోజనం పొందుతున్నారని చెప్పారు. విద్య, సామాజిక ప్రభావంపై దృష్టి సారించే స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలో కూడా గైడ్‌హౌస్ ఉద్యోగులు పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా గైడ్‌హౌస్ ఇండియా పార్ట్‌నర్, కంట్రీ హెడ్ మహేంద్ర సింగ్ రావత్ మాట్లాడుతూ హైదరాబాద్ అద్భుతమైన ప్రతిభ, ఆవిష్కరణలు, వ్యాపార వృద్ధి కలయికను అందిస్తుందన్నారు. ఈ కొత్త హబ్ ఈ ప్రాంతం పట్ల మా నిబద్ధతను మరింత బలోపేతం చేయడంతో పాటు మా ఉద్యోగులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా క్లయింట్‌లకు సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. పరిశ్రమ, నియంత్రణ నిబంధనలపై లోతైన నైపుణ్యంతో పాటు ఏఐ–ఆధారిత సేవా విధానం, కార్యాచరణ నైపుణ్యంతో గైడ్‌హౌస్ తన క్లయింట్‌లతో కలిసి పని చేస్తుందని తెలిపారు. సరికొత్త ఆలోచనలను పరిశ్రమలను మార్చే పరిష్కారాలుగా మలచడం, సమాజాన్ని పటిష్టం చేయడం, ప్రపంచవ్యాప్తంగా అర్థవంతమైన ప్రభావాన్ని చూపడం మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో ఉన్న టాలెంట్, అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ వ్యవస్థ మా వృద్ధికి కీలకం కానున్నాయన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే మా విధానం, అభ్యాసం, అభివృద్ధిలో పెట్టుబడులు, సాంకేతికత, సమాజం పట్ల మా నిబద్ధత ద్వారా గణనీయమైన ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తద్వారా ఈ ప్రాంతంలో అగ్రగామి జీసీసీగా ఎదగడమే మా లక్ష్యమన్నారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259.

# ఆశీర్వాద్ గోల్డ్ లోన్ 532వ బ్రాంచ్ ను ఘనంగా ప్రారంభించిన మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ పసంగ్



**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** లక్డికపుల్ రెడ్ హిల్స్ చౌరస్తాలో ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వారు ఆశీర్వాద్ గోల్డ్ లోన్ 532 వ బ్రాంచ్ ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ పసంగ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఘనంగా ప్రారంభించారు ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి పూజలు చేశారు బ్రాంచ్ నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి పూల బొకేలు అందజేశారు, ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ పసంగ్ మాట్లాడుతూ ముందుగా లక్డికపుల్ రెడ్ హిల్స్ చౌరస్తాలో ఆశీర్వాద్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ 532వ ఆశీర్వాద్ గోల్డ్ లోన్ కార్యాలయాన్ని ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈరోజుల్లో నిత్యవసరాల్లో బంగారు వడ్డీ రుణాలు కూడా ఒక భాగంగా ఉందని మరి మా ఆశీర్వాద్ గోల్డ్ లోన్ తక్కువ వడ్డీ రుణాలతో ప్రజల ముందుకు వచ్చామని ఇప్పుడు భారతదేశంలో మనప్పురం ఆశీర్వాద్ గోల్డ్ లోన్ కంపెనీలు 5600 పైగా ఉన్నాయని ఆశీర్వాద్ బంగారంపై రుణాలు పొందే కస్టమర్లకు పూర్తి భద్రత కల్పిస్తుందని మార్కెట్ విలువలో 85% రుణం వెంటనే మంజూరు చేస్తారని తక్కువ వడ్డీతో ఆర్బిఐ నియమ నిబంధనలకు లోబడి వ్యాపారం నిర్వహిస్తున్నామని అన్నారు తాకట్టు పెట్టిన బంగారానికి పూర్తి భద్రత 24/7 సీసీ కెమెరాలు అనుసంధానం ఉంటుందని భరోసా ఇచ్చారు అన్ని బ్రాంచ్ లోను గోల్డ్ లోన్ బిజినెస్ లోన్ ఎం.ఎస్.ఎం.ఈ లోన్, హోమ్ లోన్స్, పర్సనల్ లోన్స్, సెక్యూర్ పర్సనల్ లోన్స్ , ఇంట్లో ఉండే ఆడవారికి మహారాణులకు రెండు లక్షల రూపాయల వరకు సెక్యూరిటీతో వితౌట్ సెక్యూరిటీతో లోన్లు ఇస్తున్నామని వాళ్ళు ఎంచుకున్న పనులను బట్టి అనేక రకాలుగా అభివృద్ధి చెందడానికి ఉపయోగపడతాయని తెలిపారు, అలాగే రెడ్ హిల్స్ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, అందజేశారు చిన్నారులు చక్కగా చదువులో రాణించాలని అలాగే క్రీడల్లో కూడా తల్లిదండ్రులు విద్యార్థులకు ప్రోత్సాహకారాన్ని ఇవ్వాలని అన్నారు, హైదరాబాదులో త్వరలోనే మరిన్ని బ్రాంచ్లు ప్రారంభించడానికి సన్నహాలు చేస్తున్నామని సంతోషం వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో ఆశీర్వాద్ గోల్డ్ ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ పసంగ్, రీజనల్ మేనేజర్ ఎం శ్రీనివాసరావు, నరసింహ, ఫీల్డ్ జోనల్ మేనేజర్ మగేష్, రామకృష్ణ, ఏ.ఎం. సెక్యూరిటీ జయరాం, రీజనల్ హెడ్ ఆడిట్ మహేందర్, బ్రాంచ్ హెడ్ సునీత, ఇంటెలిజెన్స్ ఎస్ఐ వెంకట్రామిరెడ్డి ,హోంగార్డు ఆరిఫ్, స్థానికులు జే. ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు

# 22 ఏ సెక్షన్ లో భూముల చేర్పు పై సిబిఐ విచారణ జరపాలి

## - ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు - ప్రజల ఆస్తులతో ఆటలాడితే సహించేది లేదు... బిఆర్ఎస్ తరపున పోరాటం తప్పదు



**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 20 (వన్‌నేషన్):** గురువారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి శేషాద్రి నగర్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరిస్తున్న నిరంకుశ పరిపాలనపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విరుచుకుపడ్డారు ...ముఖ్యంగా మూడు సంవత్సరాల నుంచి కాలయాపన తప్ప ఒక్క మంచి పని చేసిన పాపాన పోలేదని.. 22 ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు చేర్చి నానా ఇబ్బందులుకు గురి చేస్తున్నారని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత జనవరిలో(దాదాపు 8నెలల క్రితం) కైతలాపూర్ లో రిజిస్ట్రేషన్ ఆఫీస్ శంకుస్థాపన కొరకు వచ్చినప్పుడు 22ఏ సెక్షన్ లో ప్రజల ఆస్తులు ఉండడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నారని ఆనాడే చెప్పానని.. కానీ ఇప్పుడు ఏమీ తెలియనట్టు అధికారులు తప్పుతో ఇదంతా జరిగిందని ఒక మంత్రి క్షమాపణ చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు.. ఇలా ప్రజల ఆస్తులు 22ఖ సెక్షన్ లో చేర్చి వారి దగ్గరికి వచ్చి ముడుపులు సమర్పించిన వారికి ఉపశమనం కలిగిస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయని..దీనిపై కచ్చితంగా సి.బి.ఐ విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.. తెలంగాణలో కోటి ఎకరాలును ఈ 22 ఏ సెక్షన్ లో పెట్టడం వల్ల కచ్చితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ...ఇదా ప్రజాపాలన అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.. ఇదంతా కేవలం డబ్బులు దండుకోవడానికి తప్ప మరి ఏదీ లేదని ఇప్పుడు అధికారులు తప్పంటూ మాట్లాడటం ఎంతవరకు సమంజసము అని అన్నారు.. ఇప్పటికైనా అధికారులు మేల్కొని జాగ్రత్తగా ఉండకపోతే భవిష్యత్తులో మీరు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన హితవు పలికారు ..ఉదాహరణకు కెపిహెచ్బి లోని వసంత్ నగర్ ,సర్దార్ పటేల్ నగర్ ,సి .బి. సి .ఐ .డి , సాయి నగర్,అలాగే ఆల్విన్ కాలనీ తులసి నగర్ ఇవన్నీ కూడా దాదాపు 50 సంవత్సరాల నుంచి పట్టా భూముల్లో ప్రజలు నివసిస్తున్నారని వీటిని కూడా 22ఎలో చేర్చడం ఏ ప్రాతిపదికన చేర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు ...ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల పక్షాన నిలబడకపోతే కచ్చితంగా పోరాటం చేస్తామని ..దీన్ని వదిలే ప్రసక్తి లేదని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.. ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా పక్కనపెట్టి చివరికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కూడా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని.. రాష్ట్రానికి చెందిన బిజెపి కేంద్ర మంత్రులు కూడా దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం వచ్చిందని అన్నారు.. ఎన్నో కష్టనష్టాలను గూర్చి ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలు అడ్డుపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని తీస్తే ఆ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుందని అన్నారు.. దీనిపై కచ్చితంగా సిబిఐ విచారణ జరిపించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.. ఇంత జరుగుతున్నా మాకు తెలియదు అధికారులు తప్పు అంటూ అనడం ప్రజలపై వీరికున్న చిత్తశుద్ధి మనకు అర్థమవుతుందని .. కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి మరియు ఆయన హయాంలో జరిగిన ఫ్లైఓవర్లు ఆసుపత్రుల నిర్మాణాలను ఇప్పుడు ప్రారంభించడం తప్ప ఇంకేమీ లేదని...ఇప్పటికైనా ప్రజలు గ్రహించి వీరికి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆధారాలతో సహా మేము ఈ ప్రభుత్వం చేసిన ఘన కార్యాలు వివరిస్తామని ..రాఘవ కన్స్ట్రక్షన్ పేరుతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముందుకు వెళ్లడం ఆయనకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆయన డబ్బులు సంపాదించుకోవడం తప్ప.. ఇంకేమీ లేదని ఎద్దేవా చేశారు.. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రజల పక్షాన లేకుంటే బిఆర్ఎస్ పార్టీ తరపున కచ్చితంగా పోరాటం సాగిస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు ,జూపల్లి సత్యనారాయణ, మాధవరం రంగారావు ,సీనియర్ నాయకులు తులసీరావ్ తదితరులు పాల్గొన్నారు..

# స్టే కి ముందు మంజూరైన షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల్ని ఎందుకు ఆపారు

### తూము శ్రవణ్ కుమార్




**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 20 (వన్‌నేషన్):** తెలంగాణలో పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు లక్షలాది మంది పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలిచాయని, అలాంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.గతంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులు ఎమ్మార్వో ఆఫీస్ చుట్టూ తిరిగే భాద లేకుండా వాళ్ళ ఇళ్ళకి వెల్లి చెక్కులను అందజేశారని గుర్తు చేశారు.కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని, పెళ్లిళ్లు ముగిసి సంవత్సరం , రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికే మంజూరైన చెక్కులు చేతికి రాక పేద కుటుంబాలు ఎమ్మార్వో ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్టే రావడానికి రెండు నెలల ముందే మంజూరైన చెక్కులు కాబట్టి, వీటిని ప్రత్యేక ప్రాతిపదికన పరిగణించి కోర్టుకు పూర్తి వివరాలు సమర్పించి లబ్ధిదారులకు వెంటనే అందజేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని స్పష్టం చేశారు. హైకోర్టు స్టే ఆదేశాలు రాకముందే రెవెన్యూ శాఖ నుంచి మంజూరై, సంతకాలు పూర్తయిన చెక్కులను కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలిపివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. చెక్కులు సకాలంలో అందించి ఉంటే పేద కుటుంబాలకు ఎంతో మేలు జరిగేదని, ఇప్పుడు కోర్టు స్టే పేరుతో ఆ చెక్కులు నిలిచిపోయి లబ్ధిదారులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరితగతిన స్పందించి లబ్దిదారులకు న్యాయం చేయాలని లేనిపక్షంలో భాదితుల తరుపున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# 'రెడ్‌మీ నోట్ 17 5జీ' ఫోన్ లాంచ్ చేసిన సినీనటి హెబ్బా పటేల్

**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** షావోమీ సబ్‌బ్రాండ్ రెడ్‌మీ గురువారం భారత్‌లో 'నోట్ 17 5జీ' స్మార్ట్‌ఫోన్‌ను అధికారికంగా అమీర్ పేటలో సత్యా ఏజెన్సీస్ వాల్యూ జోన్ లో సినీనటి హెబ్బా పటేల్ విడుదల చేశారు. ఈ సిరీస్‌లో దేశీయ మార్కెట్‌లోకి ప్రవేశించిన తొలి ఫోన్ ఇదే కావడం విశేషం. 8,000 ఎంఏహెచ్ భారీ బ్యాటరీ, 120ఎఓ అమోలెడ్ డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 4 ప్రాసెసర్ వంటి బలమైన ఫీచర్లతో తీసుకొచ్చిన ఈ స్మార్ట్‌ఫోన్ ప్రారంభ ధరను కంపెనీ రూ.27,999గా నిర్ణయించింది.



షావోమీ నిర్వహకులు సుదీప్ నల్లచెరువు మరియు శ్రీనివాస్ నల్లచెరువు మాట్లాడుతూ ఈ ఫోన్ రెండు వేరియంట్లలో అందుబాటులోకి వచ్చింది. 6GB RAM + 128GB స్టోరేజ్ వేరియంట్ ధర రూ.27,999 కాగా, 8GB RAM + 128GB స్టోరేజ్ మోడల్ ధర రూ.30,999గా ఉంది. ప్రారంభ ఆఫర్ కింద ఎస్‌బీఐ, యాక్సిస్, కొటక్ క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసే వారికి రూ.3,000 తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది.

రెడ్‌మీ నోట్ 17 5జీలో 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీ ప్లస్ ట్రూకలర్ అమోలెడ్ (ూామీూాజుణ) డిస్‌ప్లేను అందించారు. ఇది 120Hz రిఫ్రెష్ రేట్, 1,800 నిట్స్ గరిష్ఠ బ్రైట్‌నెస్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ ఫోన్ ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్ ఓఎస్ 3 (HyperOS 3) పై పనిచేస్తుంది. వినియోగదారుల కోసం కంపెనీ



నాలుగేళ్ల ఆపరేటింగ్ సిస్టమ్ (OS) అప్‌డేట్లు, ఆరేళ్ల సెక్యూరిటీ అప్‌డేట్లను అందిస్తామని స్పష్టం చేసింది.

ఈ స్మార్ట్‌ఫోన్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 4 జెన్ 4 చిప్‌సెట్‌తో శక్తివంతమైన పెర్ఫార్మెన్స్‌ను అందిస్తుంది. ఇందులో గరిష్ఠంగా 8GB RAM, 256GB స్టోరేజ్ అందుబాటులో ఉండగా, మైక్రో ఎస్‌డీ కార్డ్ సహాయంతో మెమరీని 2TB వరకు విస్తరించుకునే వెసులుబాటు కల్పించారు. దుమ్ము, నీటి నుంచి రక్షణ కోసం IP65 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్, హీటింగ్ తగ్గించేందుకు మెరుగైన కూలింగ్ సిస్టమ్‌ను పొందుపరిచారు. ఫొటోగ్రఫీ విభాగంలో వెనుకవైపు 50 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరాతో పాటు ఒక సెకండరీ కెమెరాను అమర్చారు. సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం ముందు భాగంలో 8 మెగాపిక్సెల్ కెమెరా ఉంది. ఈ ఫోన్‌లో ప్రధాన ఆకర్షణ దీని బ్యాటరీ. 45ఔ ఫాస్ట్ ఛార్జింగ్‌కు మద్దతిచ్చే 8,000 mAh భారీ బ్యాటరీని అందించారు. ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే దాదాపు రెండున్నర రోజుల పాటు నిరంతరాయంగా పనిచేస్తుందని కంపెనీ చెబుతోంది. దీనితో పాటు 22.5ఔ రివర్స్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఇందులో లభిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యా ఏజెన్సీస్ నిర్వహకులు యూసఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్రతకు, సాంకేతిక విప్లవానికి బాటలు వేసిన రాజీవ్ గాంధీ

### చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి



**బాలాపూర్ ఆగస్టు 20 (వన్‌నేషన్):** మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్‌లో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ భారతదేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసి, విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాయకుడు అని,18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ యువతను రాజకీయ మరియు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములను చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. పంచాయతీ రాజ్ చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ చేపట్టి గ్రామాలకు, స్థానిక సంస్థలకు స్వయంప్రతిపత్తి కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని, ఆయన మార్గంలో నడుస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణాది ప్రగతికి కలిసి కదులుదాం

(1వ పేజీ తరువాయి)

రైలు కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. అమరావతి, బెంగళూరు, చెన్నై నగరాలను అనుసంధానించే ఈ మార్గం మూడు రాష్ట్రాల ఆర్థిక కార్యకలాపాలకు మరింత ఊతమిస్తుందన్నారు. ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్లు, తమిళనాడు 2.6, కర్ణాటక 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలుగా లక్ష్యాలు నిర్దేశించుకున్నాయని.. సమష్టిగా దక్షిణ భారత రాష్ట్రాలన్నీ 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదుగుతాయని వివరించారు. కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో పరస్పర విశ్వాసం, రాష్ట్రాల మధ్య సహకారం, సమష్టి అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా సదరన్ కౌన్సిల్ పనిచేయాన్నారు. ఇక్కడ తీసుకున్న నిర్ణయాలు త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని కోరారు. 'దక్షిణాది రాష్ట్రాలకు ఉమ్మడి లాజిస్టిక్స్ వ్యవస్థ, డ్రై పోర్టుల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలి. ఇది దక్షిణ భారతాన్ని సమీకృత ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా మార్చగలదు. దక్షిణాది గ్రిడ్‌ను జాతీయ విద్యుత్ గ్రిడ్‌తో అనుసంధానించాలి. ఒక రాష్ట్రంలో మిగులు కరెంటు ఉంటే మరో రాష్ట్ర అవసరాన్ని తీర్చే విధంగా సమర్ధ విద్యుత్ మార్పిడి వ్యవస్థ అవసరం. దక్షిణాది వర్సిటీలు, ఇతర స్కిల్లింగ్ సంస్థలతో కలిసి సంయుక్త నైపుణ్యాభివృద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ప్రకృతి విపత్తుల సమయంలో పరస్పర సహాయానికి ప్రత్యేక విపత్తు నిర్వహణ టాస్క్‌ఫోర్స్ (మ్యూచువల్ ఎయిడ్ ఫోర్స్)ను కేంద్రం ఏర్పాటు చేయాలి. దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలను ఉత్తర భారతంలోని ఆధ్యాత్మిక కేంద్రాలతో అనుసంధానిస్తూ ప్రత్యేక వారసత్వ, పర్యాటక, తీర్థయాత్ర సర్క్యూట్ ఏర్పాటు చేయాలి. తిరుపతి, శ్రీశైలం, కాంచీపురం, మధురై, రామేశ్వరం, మైసూరు వంటి ప్రాంతాలను వారణాసి, అయోధ్య, చార్‌ధామ్ ప్రాంతాలతో అనుసంధానిస్తే.. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని ప్రోత్సహించవచ్చు.'

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# టైగర్ నరేంద్ర పోరాట స్ఫూర్తి తరతరాలకు ఆదర్శం

**- 80వ జయంతి సందర్భంగా ఘన నివాళులు - ఆయన ధైర్యం, స్థైర్యం, పోరాట పటిమను యువత ఆదర్శంగా తీసుకోవాలి - కటకం నర్సింగ్ రావు**



**మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు**

**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** ప్రజా జీవితంలో పదవుల కంటే ప్రజా లక్ష్యమే గొప్పదని చాటిచెప్పిన 'టైగర్ నరేంద్ర' పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు. టైగర్ నరేంద్ర 80వ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలు, పోరాట ప్రస్థానం భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు.టైగర్ నరేంద్ర అనే పేరులో గర్వం కంటే ధైర్యం, స్థైర్యం, పోరాట పటిమ దాగి ఉన్నాయని వారు పేర్కొన్నారు. నమ్మిన లక్ష్యం కోసం భయమెరుగక నిలబడటం, విభేదాలు--విమర్శలను ధైర్యంగా ఎదుర్కోవడం, పదవి పోతుందనే భయంతో నిర్ణయాల నుంచి వెనక్కి తగ్గకపోవడం ఆయన ప్రత్యేకతలని గుర్తుచేశారు.విజయం వచ్చినప్పుడు ఎంత సమానంగా స్వీకరించారో, ఓటమిని కూడా అంతే హుందాగా స్వీకరించారని, రాజకీయ పరిస్థితులు మారినా ప్రజా జీవితాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆకాంక్షల కోసం పనిచేశారని వక్తలు కొనియాడారు. పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేయాలన్న ఆయన ఆలోచన నేటి రాజకీయ నాయకులు, యువతకు మార్గదర్శకంగా



నిలుస్తుందని అన్నారు.వారసత్వం అంటే పేరును మోసుకెళ్లడం కాదు.. సొంత ముద్రతో ముందుకు సాగడం' అనే భావనను నరేంద్ర జీవితం చాటిచెప్పిందని పేర్కొన్నారు. చరిత్రలో పేరు సంపాదించుకోవడం కోసం కాకుండా, చరిత్రలో మార్పు తీసుకురావడం కోసం పోరాడిన వ్యక్తిగా ఆయనను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. టైగర్ నరేంద్ర పోరాట స్ఫూర్తి మరుగున పడకుండా, ఆయన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో ఆలోచన సాధన సమితి కార్యక్రమాలను కొనసాగిస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ్ రావు తెలిపారు. ఆయన ధైర్యం, స్థైర్యం, పోరాట పటిమ యువతకు నిరంతరం మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. సమితి ఆశయం, ఆలోచన, ఆచరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ఆర్య 33 జిల్లాల మహాసభ గౌరవ అధ్యక్షుడు, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కొంపోజ్ నరహరి చారి, పెద్ద వూరి బ్రమ్మయ్య, ఒట్టె జానయ్య, అఖిలభారత సంఘం పద్మశాలి మహిళా విభాగం కార్యదర్శి కృష్ణ సంతోషి, బీసీ సంఘంసెక్రెటరీ ,జాతీయ బి సి సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, మల్లికార్జున్ గోదా, తదితరులు పాల్గొని టైగర్ నరేంద్రకు ఘన నివాళులు అర్పించారు.టైగర్ నరేంద్ర జీవితం, ఆయన పోరాటం, ప్రజల పట్ల ఆయన నిబద్ధతను నేటి యువత తెలుసుకోవాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు.నరేళ్ల దేవేందర్, గందమల్లి ఆనంద్, బొంగు ప్రసాద్ గౌడ్, వన్నాల శ్రీరాములు, కత్తుల సుదర్శన్, రామకృష్ణ యాదవ్, జితేంద్ర, కప్పర ప్రసాద్, గుజ్జ సత్యం, వట్టి జానయ్య యాదవ్, తదితరులు పాల్గొని టైగర్ నరేంద్రకు ఘన నివాళులు అర్పించారు

# స్పెషల్ డ్రైవ్ రిక్రూట్‌మెంట్ జీవో పునరుద్ధరణపై ముఖ్యమంత్రికి అభినందనలు



**ఉస్మానియా విశ్వవిద్యాలయం, ఆగస్టు 20 (వన్‌నేషన్):** స్పెషల్ డ్రైవ్ రిక్రూట్‌మెంట్ (Special Drive Recruitment) జీవోను పునరుద్ధరించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం ఆధ్వర్యంలో అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఫోరం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. జీవో కోసం కృషి చేసిన మంత్రి అట్లూరు లక్ష్మణ్ . మాజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్. ప్రస్తుత దివ్యాంగుల ప్రిన్సిపల్ సెక్రెటరీ శృతి ఓజ చెరుకు నాగభూషణం. పి వెంకటేశ్వర్లు కు కృతజ్ఞతలు అనంతరం దివ్యాంగ విద్యార్థులు, యువత మరియు ఫోరం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక నియామక ప్రక్రియను పునరుద్ధరించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి మార్గం సుగమం అవుతుందని ఫోరం ప్రతినిధులు పేర్కొన్నారు. ఇది దివ్యాంగ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంలో కీలకమైన నిర్ణయమని అన్నారు.

విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తరఫున ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా దివ్యాంగుల సంక్షేమం, విద్య, ఉపాధి మరియు హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల దివ్యాంగుల ఫోరం తెలంగాణ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్. అశోక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మారవేణి చంద్రశేఖర్ యాదవ్ ఉపాధ్యక్షులు డాక్టర్ కుర్షిత్ మియా మహిళా అధ్యక్షురాలు ధనమ్మ కార్యవర్గ సభ్యులు, వెంకటేశ్వర్లు శివ యాదవ్, అరవిందు దివ్యాంగ విద్యార్థులు నిరుద్యోగ యువత మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్‌పై సీపీ ప్రత్యేక పరిశీలన



**హైదరాబాద్, ఆగస్టు 20 (వన్‌నేషన్):** కేబీఆర్ పార్క్ చుట్టుపక్కల వన్‌వే ట్రాఫిక్ విధానం అమలు నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ బంజారాహిల్స్ ప్రాంతంలో పర్యటించి ట్రాఫిక్ పరిస్థితిని పరిశీలించారు. రద్దీ సమయాల్లో వాహనాల రాకపోకలు, వన్‌వే మార్గాల్లో ట్రాఫిక్ కదలికలను స్వయంగా గమనించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని, అవసరమైన ప్రాంతాల్లో పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గించి, వాహనాల రాకపోకలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# క్లస్టర్-10లో 'ఇంటింటా తెలుగుదేశం' విజయపథం!





**ఎమ్మిగనూరు ఆగస్టు 20 MD యూసుఫ్ (వన్ నేషన్) :** ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారి మార్గదర్శకత్వంలో మన క్లస్టర్-10 దూసుకెళ్తోంది! మొత్తం 30 బూత్‌లకు గాను ఇప్పటికే 10 బూత్‌లలో 100%



కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశాం! ఈ విజయం కోసం అహర్నిశలు శ్రమించిన బూత్ ఇన్‌చార్జులకు, యూనిట్ ఇన్‌చార్జులకు, వార్డు అధ్యక్షులకు, గృహ సారథులకు మరియు కార్యకర్తలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ఇదే ఉత్సాహంతో మిగిలిన బూత్‌లలో కూడా త్వరలోనే 100% ప్రగతి సాధిద్దాం! జై తెలుగుదేశం! జై చంద్రబాబు! జై జయనాగేశ్వర్ రెడ్డి!కే. దాదా సాహెబ్, క్లస్టర్-10 ఇన్‌చార్జి, ఎమ్మిగనూరు.

# సామాన్యుడిలా బైక్‌పై సీపీ సజ్జనార్.. కేబీఆర్ చుట్టూ చక్కర్లు!

## వన్‌వే ట్రాఫిక్‌పై క్షేత్రస్థాయిలో పరిశీలన.. వాహనదారుల ఇబ్బందులపై ఆరా



**రంగారెడ్డి, ఆగస్టు 20 (వన్‌నేషన్):** సాధారణంగా పోలీసు వాహనాల కాన్వాయ్‌లో కనిపించే పోలీస్ కమిషనర్.. ఈసారి మాత్రం సామాన్యుడిలా బైక్‌పై రోడ్డెక్కారు. కేబీఆర్ పార్క్ చుట్టూ కొత్తగా అమల్లోకి వచ్చిన వన్‌వే ట్రాఫిక్ విధానం ఎలా పనిచేస్తుందో స్వయంగా తెలుసుకునేందుకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ బైక్‌పై చక్కర్లు కొట్టారు. రోడ్ నంబర్ 45 నుంచి జూబ్లీ చెక్‌పోస్ట్, వెంకటగిరి, కేబీఆర్ పార్క్ ప్రధాన గేటు, ముగ్ధ జంక్షన్, బసవతారకం, అగ్రసేన్ చౌరస్తా, ఫిల్మ్‌నగర్ జంక్షన్ మీదుగా తిరిగి రోడ్ నంబర్ 45 వరకు రెండుసార్లు ప్రయాణిస్తూ ట్రాఫిక్ రాకపోకలను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం వేళల్లోనూ మరోసారి పరిస్థితిని సమీక్షించారు. అగ్రసేన్ చౌరస్తా, ఫిల్మ్‌నగర్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లీ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ ప్రధాన గేటు తదితర ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులతో సీపీ మాట్లాడారు. వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ట్రాఫిక్ రాకపోకల సరళిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వన్‌వే అమలైన తొలిరోజు లేన్ల మార్పిడిపై వాహనదారుల్లో కొంత అయోమయం నెలకొన్నప్పటికీ ప్రస్తుతం రాకపోకలు సాఫీగా సాగుతున్నట్లు సిబ్బంది సీపీకి వివరించారు. వాహనదారులకు స్పష్టత కల్పించేందుకు జంక్షన్ల వద్ద సైన్‌బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు తగినంత మంది ట్రాఫిక్ సిబ్బందిని మోహరించినట్లు తెలిపార హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ రూ.1,100 కోట్లతో ఏడు ఫ్లైఓవర్లు, ఏడు అండర్‌పాస్‌ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. పనులను వేగవంతం చేసేందుకు పార్క్ చుట్టూ వన్‌వే ట్రాఫిక్ విధానాన్ని అమలు చేస్తున్నారు. ఇప్పటికే ట్రయల్ రన్‌లు నిర్వహించి, గుర్తించిన సమస్యలకు అనుగుణంగా ట్రాఫిక్ మార్పులు చేశారు. ట్రాఫిక్ పరిస్థితిని కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. నాలుగు షిఫ్టుల్లో వెయ్యి మందికిపైగా సిబ్బందిని మోహరించడంతో పాటు సీసీ కెమెరాలు, డ్రోన్లు, హై-రైజ్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. వన్‌వే విధానం సుమారు రెండేళ్లపాటు కొనసాగే అవకాశం ఉన్నందున వాహనదారులు ముందుగానే ట్రాఫిక్ అడ్వైజరీలను పరిశీలించి ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. రాంగ్‌సైడ్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నగరవాసులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి, సూచనలు పాటించాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.